


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

01 జనవరి 2026 పేజీలు : 08


## వేమిరెడ్డి దంపతులను కలిసిన టీడీపీ జిల్లా అధ్యక్షులు



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులను నూతనంగా నియమితులైన తెలుగుదేశం నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర , జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం నెల్లూరులోని వీపీఆర్ నివాసానికి వచ్చినవారు.. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి సమర్థవంతంగా కృషి చేయాలని, తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎంపీ వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిరువురికి అభినందనలు తెలిపారు.

# ప్రతి ఇంటా పింఛన్ల వెలుగులు

### మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి




నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

వృద్ధాప్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎం చంద్రబాబు నాయుడు అండగా నిలిచారని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. 54వ డివిజన్‌లోని భగత్‌సింగ్ కాలనీలో బుధవారం పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. ఒక్కరోజు ముందే మంత్రి నారాయణ ఇంటింటికి వెళ్లి పెన్షన్‌లు అందచేసారు. వృద్ధులు, వికలాంగుల బాగోగులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు.మంచును సైతం లెక్కచేయకుండా తెల్లవారు జామునే తమ ప్రాంతానికి వచ్చిన మంత్రి నారాయణ, కమీషనర్ నందన్, ఇంచార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మసీదులో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. పెన్షన్ దారులు కళ్ళలో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. 1వ తేదీనే నూతన సంవత్సరం కావటంతో సీఎం ఆదేశాలతో ముందురోజే పెన్షన్‌లు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. పెన్షన్ 3 వేల నుంచి 4 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెల్లవారుజాము నుంచే పెన్షన్‌ల పంపిణి

-మిగతా 2లో

## పింఛన్ల పంపిణీ చరిత్ర సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వం




- పింఛన్ల కోసం ఏటా వైసీపీ హయాం కంటే రూ.13500 కోట్లు అదనంగా చెల్లింపు
- దేశమంతా ఏపీ వైపు చూసేలా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు వైసీపీ మూసేసిన కీలక శాఖలకు జీవం
- కండీషన్ బెయిల్ పై తిరిగే వ్యక్తి.. నాపై నోరుపారేసుకోవడం హాస్యాస్పదం
- వైసీపీ హయాంలో నాపై 18 అక్రమ కేసులు పెట్టారు.. ఏ రోజూ పారిపోలేదు.. ధైర్యంగా ఎదుర్కొన్నా !
- మనుబోలు బీసీ కాలనీలో పింఛన్ల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

# కోవూరు అభివృద్ధికి శ్రీకారం

- కోవూరు పంచాయతీలోని 10వ వార్డులో పెన్షన్ పంపిణీ
- రూ.50 లక్షలతో పీటర్స్ కెనాల్ కల్వర్ట్,17 లక్షలతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం
- కోవూరు పంచాయతీని మున్సిపాలిటిగా అప్ గ్రేడ్ చేసేందుకు మంత్రి సమ్మతి
- 1 కోటి 50 లక్షల 15వ ఆర్థిక సంఘ నిధులతో రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాం
- 1 కోటి 45 లక్షల జల్ జీవన్ నిధులు తాగునీటి అవసరాల కోసం వెచ్చించాం
- కోవూరు పట్టణ అభివృద్ధికి 6 కోట్ల రూపాయలు కేటాయించాం
- కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నాం
- ఎంపీ లాడ్స్ ద్వారా 50 లక్షలు నిధులు కేటాయించిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుకు, కోవూరు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీ వేమిరెడ్డికి ధన్యవాదాలు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీలోని 10వ వార్డులో పెన్షన్ పంపిణీ చేసిన అనంతరం.. ఆమె రామిరెడ్డి తోట ప్రాంతంలో 17 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.50 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న పీటర్స్ కెనాల్ కల్వర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికలకు ముందు చేసిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామన్నారు. వయో వృద్ధులు గౌరవ ప్రదమైన జీవితం గడిపేందుకు గతంలో 3 వేలున్న పెన్షన్ మొత్తాన్ని 4 వేలకు పెంచడం, 3 వేలున్న దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు చేసి 6 వేలు ఇవ్వడం అనేది దేశం మొత్తం మీద ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమలవుతుందన్నారు. వృద్ధులు, దివ్యాంగుల అవసరాలను గుర్తించి ప్రతి నెల క్రమం తప్పకుండా 1వ తేదీ పెన్షన్ అందిస్తున్నామని 1వ తేది ఆదివారం.. మరేదైనా సెలవు దినం వస్తే, ఒకరోజు ముందే ఇంటికి వెళ్లి పెన్షన్ అందచేస్తున్న ఘనత చంద్రబాబు కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పెరిగిన ట్రాఫిక్,

-మిగతా 2లో






# పింఛన్ల పంపిణీ చరిత్ర సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం నేపథ్యంలో ఒక రోజు ముందుగానే పింఛన్లు అందజేస్తున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకు రూ.2700 కోట్లు పింఛన్ రూపంలో పంపిణీ చేస్తున్నామని, వైసీపీ హయాంలో పింఛన్ల కోసం నెలకు కేవలం రూ.1650 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, కూటమి ప్రభుత్వం పింఛన్ల పథకానికి ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తోందని.. ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు లబ్ధిదారులకు అందించిందన్నారు. జగన్ రెడ్డి సర్కారు పింఛన్ కోసం ఖర్చు పెట్టింది ఏడాదికి రూ.19500 కోట్లు మాత్రమేనని, వైసీపీ సర్కారుతో పోలిస్తే కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.13500 కోట్లు అదనంగా ఇచ్చిందన్నారు. ఐదేళ్లలో ఒక్క పింఛన్ల కోసమే రూ.65 వేల కోట్లను వైసీపీ కంటే కూటమి ప్రభుత్వం ఎక్కువగా ఖర్చుపెట్టబోతోందన్నారు. తల్లికివందనం పథకంతో ఎంత మంది బిడ్డలుంటే అందరికీ అందిస్తున్నామని, ఈ పథకానికి ఏటా రూ.10 వేల కోట్లు అందిస్తున్నామన్నారు. దీపం పథకంతో మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ జరుగుతోందని, స్త్రీశక్తి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో




మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, దివ్యాంగులకు కూడా ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. సంక్షేమం విషయంలో మా కూటమి ప్రభుత్వం కంటే జగన్ రెడ్డి ఎక్కువ ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఒక్క మనుబోలు మండలంలో ఈరోజు 5575 మందికి పింఛన్‌గా రూ.2.45 కోట్లు ఇస్తున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోనే ప్రతి నెలా రూ.17 కోట్ల రూపాయలు పంపిణీ జరుగుతోందని, చరిత్రలో ఎన్నడూలేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు గత ప్రభుత్వం చంపేసిన కీలకశాఖలను బతికించామన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ లాంటి కీలకశాఖలు పూర్వవైభవం సంతరించుకుంటున్నాయని, నేను, కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇద్దరం వ్యవసాయ శాఖ మంత్రులుగా పనిచేశామన్నారు. ఎవరి హయాంలో ఎన్ని రైతు రథాలు ఇచ్చారో చెప్పగలడా ? వ్యవసాయ శాఖ మంత్రిగా నా హయాంలో 23,500 రైతు రథాలను (ట్రాక్టర్లు) సబ్సిడీపై అందించామన్నారు. బిందు తుంపర్ల సేద్యం రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలోనూ ఏపీని దేశంలో నెం1గా నిలబెట్టామన్నారు. రైతులకు సూక్ష్మ పోషకాలను ఉచితంగా అందజేశామని, నోరుంది కదా అని అడ్డగోలుగా మాట్లాడటం కాదు.. ప్రజల కోసం ఎవరి హయాంలో ఏం జరిగిందో చెప్పాలన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని భారీ దోపిడీ చేసి జైలుకు వెళ్లి వచ్చాడని, కండీషన్ బెయిల్‌తో బతికే వ్యక్తి కూడా నాపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో నాపై తప్పుడు కేసులు బనాయిస్తే ఎక్కడికీ పారిపోలేదు.. మా పార్టీ కార్యాలయంలో కూర్చుని అరెస్ట్ చేసుకోమని సవాల్ విసిరానన్నారు. ఐదేళ్లలో నాపై 18 అక్రమ కేసులు పెట్టించాడని, పారిపోకుండా చట్టప్రకారమే పోరాడానని తెలిపారు.

## ప్రతి ఇంటా పించన్ల వెలుగులు

*(మొదటి పేజీ తరువాయి)*

జరుగుతోందని.. పెన్షన్ కోసం ప్రభుత్వం 34 వేల కోట్లు ఏడాదికి ఖర్చు పెడుతుందన్నారు. భారతదేశంలో ఎక్కడా కూడా అంత మొత్తం చెల్లించట్లేదన్నారు. అస్తవ్యస్త పాలనతో ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం అధోగతి చేసిందని ఆయన మండిపడ్డారు. పదిలక్షల కోట్ల అప్పుల భారం మోపి వెళ్లిందనీ.. అయినా ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పక అమలుచేస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం అమలు చేస్తున్నామనీ.. రైతులకు 20 వేలు అందిస్తున్నామన్నారు. మత్స్యకారులకు 20 వేలు ఇస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో మరో 70 అన్నా క్యాంటీన్లు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వం దెబ్బకు పారిశ్రామికవేత్తలు పెట్టుబడులకు ముందుకు రాలేదనీ మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ కృషి చేస్తున్నారనీ.. అందులో భాగంగా 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. విశాఖ సమ్మిట్‌లో రాష్ట్రంలో 13 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొచ్చారని గుర్తు చేశారు. 16



లక్షల మందికి ఉపాధి కలగబోతోందని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వస్తున్న ఆధరణ చూసి వైసీపీ నేతలు ఓర్వలేకున్నారనీ.. విమర్శలు చేయటమే పనిగా పెట్టుకొన్నారని ధ్వజమెత్తారు. మంచి పనిని కూడా చేదుగా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతోటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఒకరోజు ముందుగా అందించడం జరిగిందన్నారు. గతంలో పలుమార్లు రెండు రోజులు ముందుగా పింఛన్లు అందజేయడం జరిగిందని అని గుర్తు చేశారు. ప్రజలు నూతన సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించుకునే విధంగా పింఛన్లు అందజేయడం జరిగిందన్నారు. నగర ఇన్చార్జి మేయర్ రూపుకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నేడు కార్పొరేషన్ పరిధిలో సుమారు 46 వేల మందికి 20 కోట్ల రూపాయలు మేరా సామాజిక పెంచిన అందజేయనున్నామని తెలిపారు. పేదవాళ్ళ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెన్షన్లను 4 వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్‌తో చర్చించి ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి నగరంలోని మూలపేట పరమేశ్వరి నగర్ వద్ద సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, 54వ డివిజన్ కార్పొరేటర్ సఫియా, డివిజన్ క్లస్టర్ ఇంచార్జ జహీర్, కో ఆప్షన్ మెంబెర్ జమీర్, 54 డివిజన్ ప్రెసిడెంట్ షాహీద్, యూనిట్ ఇంచార్జ్ ఖాదర్‌బాషా, టిడిపి ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు అభివృద్ధికి శ్రీకారం

*(మొదటి పేజీ తరువాయి)*


భవిషత్తులో ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేవలం 4.5 మీటర్లున్న పీటర్స్ కెనాల్‌పై కల్వర్ట్‌ను 16.5 మీటర్ల మేర వెడల్పు చేసామన్నారు. పీటర్స్ కెనాల్‌పై కల్వర్ట్ నిర్మాణానికి ఎంపి లాడ్స్ ద్వారా 50 లక్షలు నిధులు కేటాయించిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుకి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పంచాయతీగా ఉన్న కోవూరు పంచాయతిని మున్సిపాలిటిగా అప్ గ్రేడ్ చేసేందుకు మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ సమ్మతించారన్నారు. త్వరలో పురపాలక హోదా పొందనున్న కోవూరు పట్టణంలో రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకై 15వ ఆర్థిక సంఘ నిధుల ద్వారా 1 కోటి 50 లక్షలు, 1 కోటి 45 లక్షల జల్ జీవన్ నిధులతో తాగునీటి అవసరాల కోసం వెచ్చిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక 6 కోట్ల రూపాయలు వ్యయంతో కోవూరు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేస్తున్నట్టు ఆమె వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నామన్నారు. త్వరలో బాపన కాలువ ఆధునీకరణ పనులు చేస్తామని నిర్వాసితులకు నందలగుంటలో ఇంటి స్థలాలు కేటాయించామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కోవూరు నియోజక అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలన్న తన ఆశయ సాధనలో సంపూర్ణ సహకారం అందిస్తున్న అధికారులు, నాయకులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు వెంకట సుబ్బయ్య, ఇంచార్జ్ ఎంపీడీఓ చిలకపాటి శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎఇ శ్రీనివాసులు, డిఇ విజయకుమార్, ట్రాన్స్‌కో జుఇ రమేష్‌చౌదరి, పెన్నాడెల్టా జెట్టి రాజగోపాలరెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపిపి తుమ్మల పార్వతి, టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, శివప్రసాద్ రెడ్డి, తవికుమార్, పిచ్చుక మధుసూదన్, గాదిరాజు అశోక్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం మండలం పెనుబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోరిక మేరకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 2 క్రికెట్ కిట్లు, 2 వాలీబాల్, 3 షటిల్ బ్యాడ్మింటన్ సెట్లను నెల్లూరు నగరం మాగుంట లేవుట్‌లోని ఆమె నివాసంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయస్థాయికి ఎదగగలరని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు. స్పోర్ట్స్ కిట్లు అందుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెనుబల్లి జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ అనంతకృష్ణ, పిఈడి కంచర్ల శ్రీనివాసులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, రాష్ట్ర చేనేత సంఘం నాయకులు కెవి శేషయ్య, స్థానిక టిడిపి నాయకులు మహేంద్ర, కోసూరు గోపి, గుమ్మ గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలకు గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజావసరాలను గుర్తించేవాళ్లే నాయకులుగా రాణించగలరని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని కెవిఆర్ కళ్యాణ మండపంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఆమె 40 మంది గిరిజన మహిళలకు ఆమె గ్యాస్ సిలెండర్లు, స్టవ్‌లు అందచేశారు. అర్హులైన గిరిజన మహిళలను గుర్తించి వారికి కట్టెల పొయ్యిల నుంచి విముక్తి ప్రసాదించి ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ సిలెండర్లు ఇప్పించేందుకు కృషి చేసిన స్థానిక నాయకులు అమరేంద్రని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించి మాట్లాడుతూ.. ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన వున్న వ్యక్తిగా ఆమె అమరేంద్రని అభివర్ణించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలానికి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైనా పెట్టేందుకు స్థలం దొరకక అధికారులు అన్వేషిస్తుంటే మంజూరైన సబ్ స్టేషన్ ఎక్కడ రద్దయి పోతుందోనని, తన పొలంలో స్థలం ఇచ్చి ఔదార్యం చాటుకున్నారని అమరేంద్రని అభినందించారు. కట్టెల పొయ్యిల మీద వంట చేసుకునేందుకు అవస్థలు పడుతున్న గిరిజన మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ సిలెండర్ల ఇప్పించడంలో చొరవ చూపిన అమరేంద్రని నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తాను తరచూ చెప్పినట్టు నాయకులు ప్రజలతో మమేకమై పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, బుచ్చి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


# రాగూర్ పాఠ-శాలలో రంగవల్లుల పోటీలు





**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని రాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తుగా సంక్రాంతి రంగవల్లుల పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కె.దొరస్వామిరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ రంగవల్లుల పోటీలలో 101 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. ఈ మేరకు గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారిని ఓ.జ్యోతి ద్వారా బహుమతులు ప్రధానం జరిగింది సీనియర్స్ విభాగంలో సిహెచ్ హారిక మొదటి స్థానం పివి శ్రావ్య కి తృతీయ స్థానం, ముస్లిం మైనార్టీ విభాగము నుంచి ఎస్‌డి సబిహా బహుమతి పొందడం జరిగింది. ఎస్.లక్ష్మి నందిత ప్రథమ స్థానం కే.అమ్రపాలి ప్రసాద్ ద్వితీయ స్థానం డి.చాందిని శ్రీ తృతీయ స్థానం అదేవిధంగా ముస్లిం మైనారిటీ విభాగం నుంచి ఎస్కే అఫీరా బహుమతులను గెలుచుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, డైరెక్టర్ కే.దొరస్వామిరెడ్డి కరస్పాండెంట్ సిహెచ్ వి.రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిడతల రమేష్‌ను అభినందించిన బీజేపీ నేతలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** విభజింపబడిన మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగేటట్లు బిజెపి ప్రతినిధిగా ఉద్యమించి ఫలితం పొందినందుకు బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డిలు మిడతల రమేష్‌ను ఆత్మకూరు బస్టాండ్ వద్ద అభినందించారు. ప్రి గెజిట్ నోటిఫికేషన్‌లో రాపూరు కలువై సైదాపురం మండలాల విభజనతో ఉత్పన్నమయ్యే సమస్యలను నష్టాలను ప్రజల కష్టాలను సమర్థవంతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినందుకు అభినందిస్తున్నట్లు సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. విభజన ఉద్యమంలో బిజెపి ముందడుగులో ఉండి ఆందోళన చేసినందున గూడూరు నెల్లూరు జిల్లాలో కలవడం జరిగిందన్నారు. కార్యకర్తలు జేఏసీతో కలిసి ఆందోళన చేశారు. జేఏసీతోబాటు బిజెపి కార్యకర్తలు ప్రత్యక్షంగా ముందుండి ఆందోళన చేయడంతో ఫలితం దక్కిందన్నారు. వాకాడు చిట్టమూరు మండలాలను నెల్లూరు జిల్లాలో కలిపితే బాగుండేదన్నరు. ఇప్పటికైనా ప్రభుత్వం వాకాడు చిట్టమూరు మండ లాల విషయం పునరాలోచన చేయాలని పేర్కొన్నారు.

# ఆత్మకూరులో ముమ్మరంగా పండుగలాగా ఫించన్ల పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని గ్రామాల్లో బుధవారం సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిద స్థాయిల్లో ఉన్న టిడిపి కార్యకర్తలు ఊరూవాడా ముమ్మరంగా పర్యటించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా ఎల్లెడలా పండుగవాతావరణం నెలకొనగా పెన్షనర్ల సంతోషానికి అవధుల్లేకుండా కన్పించింది. ప్రతి నెలమొదటి రోజునే వృద్ధులు, వికలాంగులు, కళాకారులు, వితంతువులు, దీర్ఘకాలవ్యాధిగ్రస్థులు తదితరులందరికీ వారి ఇళ్ళవద్దకే సచివాలయ సిబ్బంది వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేస్తుండడం, 1వతేదీ సెలవు దినమైతే ముందురోజే పంపిణీ చేస్తుండడం తెల్సిందే. బుధవారం ప్రాతఃకాలంనుండే వారంతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితోపాటు వారు ఇంటింటికెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. పట్టణంలో జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు పెన్షన్లు పంపిణీ చేయగా మండలంలోని వాసిలిలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి పెన్షన్లు పంపిణీ చేశారు. నువ్వూరుపాడులో తెలుగుదేశం యూనిట్ఇన్‌చార్జ్ కొండ్రెడ్డి రమణారెడ్డి, టిడిపి కార్యదర్శి షేక్ ఖాజావలి, మస్తాన్‌వలి తదితరులు పెన్షన్లు పంపిణీ చేశారు. దేపూరులో టిడిపి నాయకుడు తూమాటి తిరుపతినాయుడు పెన్షన్లు పంపిణీ చేయగా ఆత్మకూరులోని 20వవార్డులో జోరువానలోకౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేయగా టిడిపి నాయకులు నాగులూరు చిన్నబ్బయ్య, గుర్నాధం శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు. 4వవార్డులో తెలుగుదేశం నాయకులు దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య తదితరులు పెన్షన్లు పంపిణీ చేశారు. 2వవార్డులో కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డి, 3వవార్డులో కౌన్సిలర్ గౌస్ బాషా, 14వవార్డులో కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్యయాదవ్, ఆరవేడు జంగాలపల్లిలో తెలుగుదేశం క్లస్టర్ ఇన్‌చార్జ్ తలచీరు బాబునాయుడులు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయానుసారం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో తామంతా పెన్షనర్ల ఇళ్లవద్ద పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. పట్టణంలోని వాడవాడలా పెన్షన్ల పంపిణీలో మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, వైస్‌చైర్మెన్ సర్ధార్, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, తదితరులు కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఆత్మకూరు మండలంలోని అన్నిగ్రామాల్లో, మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేంపాడు పంచాయతీ భోగ్యం వారి పల్లి జాతీయ రహదారి సమీపంలో బుధవారం కామాక్షి ట్రావెల్స్ బస్సు బోల్తా పడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రిపేర్ నిమిత్తం దుత్తలూరు నుంచి పామూరు వైపు వెళ్తున్న సమయంలో బస్సు అదుపు తప్పి ప్రమాదానికి చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో డ్రైవర్, క్లీనర్‌లు మాత్రమే ఉండగా, వారిలో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి.

## ఇసుక రవాణాలో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోండి : కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి, డెబ్రిస్ తదితర సామాగ్రి రవాణా సందర్భంలో లారీలు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్ల నిర్వాహకులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకొని రోడ్లపై వాటిని వెదజల్లకుండా తరలించాలని కమిషనర్ వైఓ నందన్ సూచించారు. స్థానిక 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో బుధవారం ఇసుకను రవాణా చేస్తున్న ఎడ్లబండ్లను ఆపి వాటి యజమానులతో కమిషనర్ మాట్లాడారు. రవాణా సమయంలో ఇసుక రోడ్లపై పడకుండా బండికి నలువైపులా చెక్కలను, ఇసుక పైన పట్టాను కప్పుకోవాలని సూచించారు. ఇసుక, ఇతర సామాగ్రి రవాణా సమయంలో నిర్దేశించిన ప్రమాణాలను పాటించకుంటే జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు.

## భూముల సమస్యలపైనే అధికంగా అర్జీలు

● రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భూముల సమస్యల పైన అధికంగా అర్జీలు రైతులు అందజేశారని రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులు చెప్పడం జరిగింది. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో భూముల సమస్యల పైన జరిగిన గ్రామసభలో డిప్యూటీ తహసిల్దార్ రాజేష్ పాల్గొని అర్జీలు తీసుకున్నారు. ఇళ్ల స్థలాలు, రైతుల పొలాలు విస్తీర్ణం తగ్గడం, ఆక్రమణలు అంశాల పైన 8 అర్జీలు అందజేశారు. ఒక నెలలో ఒక గ్రామాన్ని నాలుగుసార్లు సందర్శించడం కార్యక్రమంలో చివరి రోజు జరిగిన గ్రామసభలో వచ్చిన అర్జీలతోపాటు మరో 15 అర్జీలు ఇదివరకే వచ్చి ఉన్నాయని అధికారులు తెలిపారు. రికార్డుల పరంగా సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రావు, షేక్ అలిముత్తు, సతీష్ నాయుడు, నాటారి నాగేంద్రబాబు, దీనయ్య, దాసరి శ్రీనివాసులు, అంకయ్య, గోపాలయ్య, విఆర్ఓ నారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలపై నిఘా పెట్టిన ఎస్ఐ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల ప్రజలకు సైదాపురం ఎస్ఐ కాంతి కుమార్ హెచ్చరిక నూతన సంవత్సరం సందర్భంగా మండల ప్రజలందరూ కూడా బాధ్యతగా శాంతియుతంగా డిసెంబర్ 31వ తారీకున రాత్రి బహిరంగ ప్రదేశాల్లో కేక్ కట్ చేయడం డాన్స్‌లు వేయడం పార్టీలు టపాసులు కాల్చడం వంటి వాటికి పాల్పడరాదని అవన్నీ కూడా పూర్తిగా నిషేధం అని ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కాంతి కుమార్ తెలిపారు. అంతేకాకుండా యువత తొందరపాటు చర్యలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కుని తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన తెలుపుతూ సైదాపురం మండల పోలీస్ శాఖకు మండల ప్రజలు సహకరించి నూతన సంవత్సరం 2026 ను ఘన వేడుకలను శాంతియుతంగా సురక్షితంగా ఆనందంగా జరుపుకోవాలని ఎస్సై కాంతి కుమార్ మండల ప్రజలందరికి కూడా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## శతాధిక వృద్ధుడి మృతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని వాల్మీకివీధికి చెందిన శతాధిక వృద్ధుడు నల్లబోతుల సుబ్బయ్య (100) బుధవారం మృతిచెందాడు. స్థానిక అల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటెండర్గా విధులు నిర్వహించారు. పదవీ విరమణ అనంతరం ఆహార నియమాలు పాటిస్తూ ఏలాంటి ఆనారోగ్య సమస్యలకు గురి కాకుండా వందేళ్లు తన శేషజీవితాన్ని గడిపి మృతిచెందాడు.


# మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ మరణం బాధాకరం : మంత్రి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నూరూల్ హుద మదర్సాలో కుటుంబ సభ్యులు పరామర్శించిన మంత్రి నారాయణ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించిన మంత్రినెల్లూరుకు చెందిన ప్రముఖ ఇస్లాం ప్రబోధకుడు, ముస్లిం ఆధ్యాత్మికవేత్త హజ్రత్ మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలోని నూరూల్ హుద మదర్సాలో అబ్దుల్ వహాబ్ సాహెబ్ కుటుంబ సభ్యులను మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, వక్ఫ్ బోర్డ్ ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలతో కలిసి పరామర్శించారు. అనంతరం వారి సమాధి వద్ద దువ ప్రార్థన చేశారు. మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఆయన మరణం ముస్లిం ఆధ్యాత్మిక సేవా రంగానికి తీరని లోటన్నారు. ప్రముఖ ఇస్లామియా పండితుడు, ఇస్లామియా న్యాయ నిపుణుడు (ఫకీహ్) కూడా అని తెలియజేశారు. 60 ఏళ్లకు పైగా ఇస్లామియా విద్య, ఖుర్‌ఆన్-హదీస్ బోధనతో గడిపిన ఆయన, స్థానిక జామియా నూరుల్ హుదా మదర్సాలో సేవలందించారన్నారు. 50 ఏళ్లుగా రాష్ట్ర తబ్లిక్-ఏ-జమాత్ అధ్యక్షుడిగా ఉన్న మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్, 2008 నుంచి రాష్ట్ర జమియత్-ఉలామాకు గౌరవ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారని గుర్తుచేశారు. నెల్లూరులో 50 ఏళ్ల క్రితం మదర్సా జామియా నూరుల్ హుదా అరబిక్ కాలేజీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారన్నారు.



జీవితమంతా ఇస్లాం మత ప్రబోధకుడిగా పని చేసిన మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ నెల్లూరు జిల్లాలోనే తొలి ముఫ్రీగా గుర్తింపు పొందారన్నారు. ఆయన మరణం ఇస్లాం మతానికి, వేలాది మంది ఇస్లామిక్ విద్యార్థులకు తీరని లోటన్నారు. నెల్లూరులో మదర్సా ఏర్పాటు చేసిన వ్యక్తిగా ఆయనకు పేరు ఉందనీ, మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు. ఇలాంటి కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు అల్లా మనోధైర్యాన్ని ప్రసాదించాలనీ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ముస్లిం కమ్యూనిటీకి తామంతా అండగా ఉంటామని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతో పాటు టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాలలో కూటమి ప్రభుత్వం వెలుగులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న పాలనను గాడిలో పెట్టి పేదల జీవితాలలో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని తక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీలో పెద్దల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు వింజమూరు మండల నేతలు స్థానిక నేతలతో కలిసి ఎస్సీ కాలనీలో పింఛని పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకునే ప్రభుత్వ పరిపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఓటమి ప్రభుత్వం ప్రజల సేవలో ఉందని మాటలు చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించడం నిజమైన సుపరిపాలన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చాక ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేస్తుందన్నారు ప్రభుత్వం సాధించిన విజయాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవడం తీసుకు వెళ్ళవలసిన బాధ్యత నాయకులు, కార్యకర్తలది అన్నారు. పథకాల సూపర్ సిక్స్ పథకాల అమలతో పేద మధ్యతరగతి కుటుంబాలకు నేరుగా మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 51000 కోట్లు పింఛన్ల పంపిణీకి ఖర్చు చేసిందన్నారు. శ్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి మహిళలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నియోజకవర్గంలోని పల్లెలు రాజకీయాలు చేయకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు దాదాపు 13500 ఇంటి నిర్మాణాల కోసం దరఖాస్తు వచ్చాయని వాటిన పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తామన్నారు అంతేకాకుండా అనేక ప్రాంతాలలో జీరో సిగ్నల్ ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి 21 సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు రాబోయే రోజుల్లో ఇండస్ట్రీ పరంగా ఉదయగిరి నియోజకవర్గం ముందడుగు వేయబోతుందన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని వాసులు సిసి రోడ్లు కమ్యూనిటీ హాలు రామాలయం గుడి నిర్మాణం కొత్త పెన్షన్ల మంజూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు వెంటనే పరిష్కరిస్తానని రాబోవు రెండు మూడు సంవత్సరాలలో సాగునీరు సాగునీరు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మండల కన్వీనర్ గూడ నర్సారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కొప్పోలు రామారావు, ఎంపీపీ ఆణింగి రమణయ్య సొసైటీ నంబర్ కోడూరు నాగిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ చేబ్రోలు వసంతరావు, నాయకులు ఏగినేని శ్రీనివాసులు నాయుడు పాములపాటి మాలాద్రి కొండపల్లి వెంకటేశ్వరరావు గుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి, ఆ జనసేన నాయకులు వెంకీ మాలకొండయ్య ఊటుకూరు పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య అంచూరి శ్రీనివాసులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఠంచన్‌గా పించన్ అందిస్తున్న కూటమి ప్రభుత్వం : తుమ్మల





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి నెలమొదటి రోజునే వృద్ధులు, వికలాంగులు, కళాకారులు, వితంతువులు, దీర్ఘకాలవ్యాధిగ్రస్థులు తదితరులందరికీ వారి ఇళ్ళవద్దకే సచివాలయ సిబ్బంది వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేస్తుందని, 1వతేదీ సెలవుదినమైతే ముందురోజే పెన్షన్‌లు అందిస్తున్నామని, తాముకూడా భాగస్వామ్యులవుతూ కార్యాక్రమాన్ని పర్యవేక్షిస్తున్నామని, పెన్షన్లు లబ్దిదారులకు అందజేస్తున్నామని, తమ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, పెన్షనర్లపట్ల ఉన్న అభిమానం, ఆదరణకు నిలువెత్తు సాక్ష్యమని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు, మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మెన్ తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రాత:కాలంనుండే ఆయన 8,9వార్డుల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితోపాటు ఆయన ఇంటింటికెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. పట్టణంలో పెన్షన్ల పంపిణీని పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో 200రూపాయల పెన్షన్‌ను 2వేల రూపాయలకు పెంచారని, గత ప్రభుత్వం ఐదేళ్ళపాటు 250వంతున 3వేల రూపాయలకు పెంచగా చంద్రబాబునాయుడు పదవిచేపట్టగానే నాలుగు వేలకు పెంచడంతోపాటు మూడునెలల అరియర్స్‌ను కూడా కలిపి ఇళ్ళ వద్దనే పంపిణీ చేయించారని పేర్కొన్నారు. నెల మొదటి రోజు సెలవుదినమైతే ముందురోజే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం, అన్నిప్రాంతాల అభివృద్ధితో పాటు అందరికీ ప్రతినెలా 1వతేదీనాడే పెన్షన్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయానుసారం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో తామంతా పెన్షనర్ల ఇళ్లవద్ద పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఐదవవార్డు పరిధిలో కౌన్సిలర్ షేక్ మహబూబ్‌బాషా పెన్షన్లు పంపిణీచేశారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా కార్యకర్త అవార్డులు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి చెందిన 32 మంది కార్యకర్తలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం పార్టీ కార్యాలయంలో ఉత్తమ సేవా కార్యకర్త అవార్డులు తన చేతుల మీదుగా అందజేసి అభినందించారు. సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపిస్తూ ముందు సాగిన వారందరికీ ఆయన అవార్డులు అందజేసి ప్రశంసించారు. అదేవిధంగా గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని నిలబడిన కార్యకర్తలకు ప్రస్తుతం పని చేస్తున్న కార్యకర్తలకు అందరికీ అండగా ఉంటామని ఎమ్మెల్యే సోమిరెడ్డి భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ




**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం కావలి ఆర్సీ ఇన్‌చార్జ్ గర్రె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కావలి ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య పాల్గొని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అతిథిలుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు బొట్ల గుంట శ్రీహరి నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కనమర్లపూడి నారాయణ, మాజీ ఎంపీపీ దామిశెట్టి పూర్ణయ్య మాజీ కౌన్సిలర్ లు తోట వెంకటేశ్వర్లు, కలికి శ్రీనువాసులరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు, అడ్వకేట్ కరవది భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలేఖ్య, మన్నవ రవిచంద్ర, మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు చేరవేస్తూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న పత్రిక నేటి దినపత్రిక సూర్య అన్నారు. అలానే పార్టీలకు అతీతంగా వార్తాలను ప్రచురించటంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య యాజమాన్యంకు, స్టాప్ రిపోర్టర్‌లకు,కావలి పట్టణ ప్రజలకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు.

## ఖాతాదారులకు క్యాలెండర్లు డైరీలు పంపిణీ




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు నూతన సంవత్సరం పురస్కరించుకొని ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ వింజమూరు పట్టణంలో ఉత్తమ ఖాతాదారులకు క్యాలెండర్లను డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ.. ఖాతాదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు తమ బ్యాంకు పరిధిలో ఉత్తమ ఖాతాదారులకు, ఖాతాదారులను స్వయంగా కలిసి వారికి క్యాలెండర్లు, డైరీలను అందజేసి తమ శాఖ పరిధిలోని వివిధ రకాల స్కీములను వివరించి వారి ఖాతాలను తమ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ షబ్బీర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు అపోలో హాస్పిటల్ లో అరుదైన వైద్య చికిత్స

▸ నోటి నుండి తీవ్రమైన రక్తస్రావంతో వచ్చిన రోగికి చికిత్స ▸ బ్రాంకిల్ ఆర్టీ ఎంబోలైజేషన్ విధానంలో చికిత్స నిర్వహించిన వైద్యులు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** అనేక అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తూ దేశంలోనే అపోలో హాస్పిటల్స్ మొదటి స్థానంలో నిలుస్తున్నాయి. తాజాగా నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఓ వ్యక్తికి అరుదైన వైద్య చికిత్సను చేపట్టి ప్రాణాలను నిలబెట్టింది. కేవలం మెట్రో నగరాలకే పరిమితమైన ఈ వైద్యం మొట్ట మొదటి సారిగా నెల్లూరులోని అపోలో బృందం విజయవంతంగా నిర్వహించింది. ఆ వివరాలను అపోలో హాస్పిటల్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సలరెడ్డి, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రావణిరెడ్డి బుధవారం హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి తెలియజేశారు. కావలి పట్టణానికి చెందిన 37 సంవత్సరాల వయస్సు కలిగిన నాగరాజు అనే వ్యక్తికి నోటి నుండి ఆగకుండా తీవ్రమైన రక్తస్రావం అవుతుండగా, నాగరాజుకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు ఒక చోట ఉబ్బి ఉండటమే కాకుండా, రంధ్రం కూడా ఏర్పడి ఉన్నట్లు గుర్తించామన్నారు. దాని కారణంగా ఊపిరితిత్తులకు చేరాల్సిన రక్తం బయటకు లీక్ అవుతూ, రక్తం నోటి గుండా బయటకు వస్తున్నట్లు తెలియజేశారు. నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో క్లిష్టమైన సమస్యలకు కూడా వైద్య సేవలు అందించే పరికరాలతో పాటూ అనుభవజ్ఞులైన వైద్య బృందాలు అందుబాటులో ఉన్నాయని చెబుతూ రోగి నాగరాజుకు బ్రాంకిల్ ఆర్టీ ఎంబోలైజేషన్ అనే పద్దతి ద్వారా చికిత్స చేసి ప్రాణాలు నిలబెట్టామన్నారు. ఎక్కడైతే రక్తనాళానికి రంధ్రం పడిందో అక్కడ కాయిన్ ను అమర్చి నోట్లో నుండి వస్తున్న రక్త స్రావాన్ని నివారించామన్నారు. చికిత్సా విధానం విజయవంతంగా సాగిందని, ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకున్నారని వైద్యులు డాక్టర్ భక్తవత్సల రెడ్డి, డాక్టర్ శ్రావణి రెడ్డి తెలిపారు. ఈ తరహా చికిత్స జరగడం నెల్లూరులో ఇదే మొదటి సారి అని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ డాక్టర్ బింధు భార్గవి రెడ్డి పాల్గొని, మాట్లాడారు. అన్నీ రోగాలకు నెల్లూరు అపోలో హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

# మేనిఫెస్టోలో హామీలు చేయండి : బుధవరపు బాలాజీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జనవరి 4వ తేదీ ఆదివారం 2026 నాడు విజయవాడ లబ్బీపేట నందుగల పద్మశాలి సేవ సంఘ కళ్యాణ మండపం నందు చేనేతల రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని జాతీయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి సమాజానికి వస్త్రాలను అందించి సంస్కృతి నాగరికతలకు ఎంతగానో ఉపయోగపడిన కళాత్మకమైన చేనేత వృత్తి నేడు దారుణమైన కష్టాల్లో కూరుకొని పోయినదని ఈ దుస్థితికి అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ గత 78 సంవత్సరాలుగా పరిపాలించిన వివిధ ప్రభుత్వాలు అనుసరించిన చేనేత వ్యతిరేక, జోలీ పరిశ్రమకు అనుకూల విధానాలు ఆచరించటం ప్రధాన కారణమని చేనేత జిల్లా నాయకులు బుధవరపు బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత పరిశ్రమ రక్షణకి చేనేత కార్మికుల జీవనానికి తోడ్పడే న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వాలు నిరాకరిస్తున్నాయి. ఎన్నికల సందర్భంలో చేసిన వాగ్దానాలు నెరవేర్చడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నపుడు చేనేతలకు అనుకూలంగా ఉన్నట్టుగాను, అధికారం చేపట్టిన తర్వాత అందుకు భిన్నంగాను ద్వంద వైఖరితో అన్ని రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ఫలితంగా చేనేతల న్యాయమైన డిమాండ్లు కేవలం డిమాండ్ గానే దశాబ్దకాలుగా మిగిలిపోతున్నాయి ఫలితంగా చేనేత వృత్తి దారుణంగా నష్టపోయింది. చేనేతలకు 100శాతంగా ఉన్న చేనేత వృత్తి నేడు 10శాతం కన్నా తక్కువకి పడిపోయింది. నైపుణ్యం గల చేనేతలు ఇతర పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకోవడం దుర్భరమైపోతుంది. ఆత్మహత్యలు ఆకలి చావులు చేనేతల వంతయ్యాయి. ఇట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలోని అన్ని చేనేత సంఘాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పలుమార్లు వినతిపత్రాల ద్వారాను, ఇతర పద్ధతుల్లోనూ ప్రభుత్వాలకు విన్నవించుకున్నాయి. విడివిడిగాను సమిష్టిగాను ఉద్యమాలు నిర్వహించాయి. అయినప్పటికీ ప్రభుత్వాల వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదు. ఇట్టి పరిస్థితుల్లో చేనేత న్యాయమైన డిమాండ్ల సాధనకై 21న గుంటూరులో వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం అయింది. ఉద్యమానికి ప్రయత్నంలో భాగంగా 4/1/2026న విజయవాడలో రాష్ట్రస్థాయి చేనేతల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించాలని ఆ సమావేశంలో భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించుకోవాలని తీర్మానించారు. **ప్రధాన డిమాండ్లు :** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ 50లక్షల 46వేల కోట్లలో చేనేతలకు 25వేల కోట్లు కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ మూడు లక్షల ఇరవై రెండువేల కోట్లలో చేనేతలకు 2000 కోట్లు కేటాయించాలి వెంటనే నిధులు విడుదల చేయాలి. కూటమి ప్రభుత్వం వాగ్దానం మేరకు ప్రతి సంవత్సరం 25వేల రూపాయలు ఆర్థిక సహకారం నేతన్నలందరికీ అలాగే చేనేత అనుబంధ వృత్తులు చేసుకునే కార్మికులకు కూడా జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలి. చేనేత కుటుంబాల అందరికీ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని వెంటనే అమలు పరచాలి. సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన 200 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం 1995 హ్యాండ్లూమ్ రిజర్వేషన్ చట్టం ప్రకారం చేనేతలకు 11 రకాల రిజర్వేషన్ కఠిన తరం చేసి పగడ్బందీగా అమలు జరపాలి ముల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి చట్టవుల్లం గానాలను నిరోధించి చేనేత హక్కులను కాపాడాలి. చేనేత వస్త్రాలకు వినియోగించే ప్రధాన మోడీ సరుకు చిలపనూరుకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ చట్టం హ్యాంక్ యార్న్ ప్యాకింగ్ న్యూట్రిఫికేషన్ ప్రకారం నువ్వులు మిల్లులు కనీసం 30శాతం ప్యాకింగ్ చేయాలన్న నిబంధనలకు భారతదేశంలోని ప్రతి నువ్వులు మిల్లు అమలు చేయాలి. చేనేత వస్త్ర ఉత్పత్తి వినియోగించే చిలపనూలు పట్టు రంగులు రసాయనాలు, చేనేత వస్త్రాల పైన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 43కు వ్యతిరేకంగా ఇదించిన జీఎస్టీని తక్షణమే రద్దు చేయాలి. నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వాలు రైతుల ధాన్యాలను కొనుగోలు చేస్తున్న విధంగా కొనుగోలు చేయాలి పైన పేర్కొన్న న్యాయమైన డిమాండ్ల సాధనకై తలపెట్టిన ఉద్యమ నిర్మాణానికి ప్రయత్నంగా నిర్వహిస్తున్న ఈ రాష్ట్రస్థాయి చేనేతల రౌండ్ టేబుల్ సమావేశంలో నేతను చేనేత శ్రేయోభిలాషులు తప్పక పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నామన్నారు.

# నూతనసంవత్సర శుభాకాంక్షలు : మాజీ ఎమ్మెల్యే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరాగాలని, అందరూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. అన్నివర్గాల ప్రజల్లో నూతన సంవత్సరం ఉత్సాహం, ఉత్తేజం, ఆనందం సమకేరాలని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్నివర్గాల ప్రజలకు నూతన శుభాకాంక్షలని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటండి


● శ్రేణులకు ఎమ్మెల్యే కాకర్ల పిలుపు



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** త్వరలో జగనన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మండలంలో సత్తా చాటాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. బుధవారం గోనువారిపల్లి గ్రామంలో జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన కుర్ర రత్తయ్యకు తెలుగుదేశం పార్టీలో మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముకని ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైతం పార్టీలో బీసీలకే పెద్దపీట వేస్తారని తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా బీద రవిచంద్ర యాదవ్ ను నియమించడం ఒక ఉదాహరణని తెలిపారు. మండలంలోని బీసీలంతా ఒకే తాటిపై రావాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. రిజర్వేషన్ల ప్రక్రియ ద్వారా బీసీలకు ఏ అవకాశం వచ్చినా అన్ని వర్గాలు కలుపుకొని తెలుగుదేశం పార్టీలోని బీసీ నాయకులను గెలిపించాలని తెలిపారు. కుర్ర రత్తయ్య యువ నాయకుడని, అభివృద్ధి కోరుకునే నాయకుడని, ఇలాంటి యువకులు రాజకీయాల్లోకి వచ్చి ఉన్నతమైన పదవులు అధిరోహిస్తే మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. అన్ని వర్గాలను కలుపుకొని కుర్రా రత్తయ్య ముందుకు పోవాలని, సీతారాంపురం మండలంలో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తేనే సరైన గుర్తింపు

● సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఉద్యోగి విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తే సమాజంలో, ఉన్నతాధికారుల వద్ద సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమం మరియు సాధికారత అధికారిణి కే.శోభారాణి పేర్కొన్నారు. పొదలకూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి ఎం.ప్రసాద్ రావు పదవి విరమణ సభలో బుధవారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం, ఉన్నతాధికారులు నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేసినప్పుడు ఒత్తిడికి గురికాకుండా విధులను సక్రమంగా నిర్వహించవచ్చునన్నారు. సాంఘిక సంక్షేమ శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారిగా ప్రసాద్ రావు విశేష సేవలు అందించారని అన్నారు. ఆయన శేష జీవితం ఆనందం, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. నెల్లూరు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కే.హజరతయ్య మాట్లాడుతూ.. ప్రసాద్ రావు స్నేహితుడిగా, సహ ఉద్యోగిగా ఆయన సాంఘిక సంక్షేమ శాఖకు చేసిన సేవలను కొనియాడారు. పొదలకూరు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సిహెచ్ సుధామణి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజం అని ఉద్యోగి విధి నిర్వహణలో మంచి సేవలు అందించినప్పుడే ఉద్యోగి జీవితంలో సంతృప్తి మిగులుతుందన్నారు. పొదలకూరు ఏరియాలో ప్రసాదరావు విధులు పట్ల అంకితభావంతో పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో పొదలకూరు పరిధిలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, నాలుగవ తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మకూరుకు నిధులవరదగా పదవుల ప్రవాహంగా సాగిన 2025

● తెలుగుదేశం శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం ● శాశ్వత ప్రగతి బాటలో మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో 2025 సంవత్సరం పరిశీలిస్తే నిధులవరదగా పదవుల ప్రవాహంగా కన్పించింది. పార్టీ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం కన్పిస్తోంది. ఆత్మకూరు అంటే ఆనం.. అభివృద్ధి అంటే ఆనం.. శాశ్వత ప్రగతి అంటే ఆనం.. విభిన్నవిద్యాసంస్థలు అన్నా, రెవిన్యూ డివిజన్, మున్సిపాలిటీ, జిల్లా ఆస్పత్రి అన్నా అందరూ ఠకీమని అందరూ చెప్పేపేరు ఆనం.. ఆయన నాడు, నేడూ ఆత్మకూరును అభివృద్ధి సాధించిన, సాధిస్తున్న నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రి, నేటి దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ఆత్మకూరు నియోజక వర్గం అభివృద్ధి విషయంలో గత 10సంవత్సరాలుగా పడకేసి ఉండగా ఏడాదిన్నర క్రితం శాసనసభ్యులుగా ఎన్నికైన రాష్ట్ర దేవాదాయశాఖా మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి అమిత వేగంగా ప్రగతిని పట్టాలెక్కించి పరుగులు తీయిస్తున్నారు. కాగా పార్టీపరంగా సభ్యత్వాల నమోదులో, సిఎంసహాయనిధుల మంజూరు చేయించడంలో ఆయన జిల్లాలో ప్రధమస్థానంలో నిలిపారు. ఇక ప్రభుత్వ పరంగా, పార్టీపరంగా కూడా పదువులు ఆత్మకూరుకు రప్పించడంలోకూడా ఆయన ప్రత్యేకస్థానంలో నిలిపారు. ఆయన కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఈ18నెలల్లోనే వందలకోట్ల నిధులు సాధించగా తాజాగా 26.99కోట్ల రూపాయలు సాధించారు. ఇటీవల ఆత్మకూరు మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైన్లుకు 7.10కోట్లరూపాయలు సాధించారు. ఆత్మకూరులో 251మందికి 6.27కోట్లరూపాయల గృహాల మంజూరు పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు ఆత్మకూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధులు అనారోగ్యబాధితులకు 5.76కోట్లరూపాయలు మంత్రి ఆనం అందజేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే సంక్షేమంతో పాటు అనూహ్యంగా సమాంతరంగా అభివృద్ధి సాధిస్తున్నారు. ఆత్మకూరు లో అభివృద్ధికి చిహ్నం ఆనం అనే నానుడి జనాల్లో బలంగా నాటుకుపోయింది. 2024 ఎన్నికల్లో ఆయన టిడిపి తరపున అభ్యర్థికాగానే వైసిపి బలంగా ఉన్న ఈ నియోజక వర్గంలో అభివృద్ధి ప్రదాత వచ్చారు. ఆయన ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తే ప్రగతి పరుగులు తీస్తుందని అందరూ విశ్వశించి అనూహ్యంగా అన్నివర్గాలు ఆయనకు బాసటగా నిలిచి విజయం కట్టబెట్టారు. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక సీనియర్‌గా, గతంలో అనేక మంత్రిత్వశాఖలు నిర్వహించిన నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించి ఆయనకు దేవాదాయమంత్రిగా ఎంపికచేశారు. ఆయన పదవి చేపట్టి ఏడాదిన్నర కాగా తన రాజకీయ, పాలనానుభ వంతో ముఖ్యమంత్రి సాన్నిహిత్యంతో, సహచరమంత్రుల సహకారంతో ఆత్మకూరు అభివృద్ధికి కంకణదారుడయ్యారు. ఆత్మకూరులో ఆయన మంజూరు చేయించిన 100పడకల హాస్పిటల్ ఆయన ప్రతిపాదన, కృషితో జిల్లా వైద్యశాలగా అప్‌గ్రేడ్ కాగా అన్నీ వస తులు సమకూర్చలేదని ముఖ్యమంత్రి, వైద్యశాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్ళి 300పడకల హాస్పటల్‌గా అభివృద్ధిచేసేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నారు. ఐదారు మంది మంత్రులను ఆత్మకూరుకు రప్పించి పలు అభివృద్ధి కార్య క్రమాలకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆత్మ కూరుకు రప్పించి నారంపేటవద్ద పారిశ్రామికపార్కును ప్రారంభింపజే యడంతో అనేక పరిశ్రమాలు ఇక్కడ ఏర్పాటుకు అవకాశం ఏర్పడడంతో పాటు ముఖ్యమంత్రి హామీ కూడా లభించింది. దాంతో పరిశ్రమలు రాగవలన్న విశ్వాసం, వేలాదిమంది నిరుద్యోగయువతకు ఉద్యోగావకాశాలు లబించగలవన్న నమ్మకం జనాల్లో బలంగా ఏర్పడింది. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం నత్తనడకన ఉండగా మంత్రి ఆనం దృష్టిసారించారు. అభివృద్ధి ప్రధాతగా పేరుగాంచిన ఆనం ఈఏడాది కాలంలోనే చేస్తున్న కృషి, పట్టుదల, సంకల్పం, లక్ష్యం చూస్తుంటే ఆత్మకూరు అభివృద్ధిని గతంలో పరుగులు తీయించిన మంత్రి నేడు ప్రగతిని పట్టాలెక్కిస్తున్నారని, ఇక స్పీడందుకుంటుందని, అనూహ్యంగా ఆత్మకూరు అభివృద్ధి సాధ్యమవుతుందని సర్వత్రా భావిస్తున్నారు.

### పదవుల ప్రవాహం

ఆత్మకూరు నియోజకవర్గంలో పలువురు టీడీపీ నాయకులకు 2025లో మంత్రి ఆనం ప్రత్యేక చొరవతో పదవులు లభించాయి. జిల్లా కేంద్రసహకారబ్యాంక్ చైర్మెన్‌గా ఈనియోజకవర్గానికి చెందిన మెట్టుకూరు ధనుంజయరెడ్డికి లభించగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ పదవి కూడా ఇదే నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి శాంతకుమారికి లభించింది. ఈనియోజకవర్గానికి చెందిన అబ్బూరు రమేష్‌నాయుడు, పుట్టం శ్రీనివాసులురెడ్డి, కంచర్ల మాధవి, షేక్ సల్మాషిరీన్, కటారి రమణయ్యలకు వివిద రాష్ట్రస్థాయి కార్పోరేషన్ డైరెక్టర్ పదవులు లభించాయి. ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ చైర్మెన్‌గా ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, వైస్‌చైర్మెన్‌గా గొట్టిగుండాల బుజ్జిరెడ్డికి లభించాయి. సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మెన్‌గా వేలూరు కేశవచౌదరికి లభించింది. ఆత్మకూరు సిండికేట్‌రైతుసేవాసహకారసంఘం అధ్యక్షుడుగా పరిటాల సత్యనారాయణ, బట్టేపాడు, వెన్నవాడ, భీమవరం, రాజవోలు, సంగం, చేజర్ల, బూదవాడ ప్రాధమికవ్యవసాయపరపతి సంఘాల అధ్యక్షులుగా తూమాటి ధనుంజయరెడ్డి, కొల్లి నరసయ్యానాయుడు, యర్రమల్ల చిన్నారెడ్డి, కాటంరెడ్డి నారశింహారెడ్డి, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, బూదళ్ళ వీరరాఘవరెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డిలు నియమితులయ్యారు. తాజాగా తెలుగుదేశం జిల్లా కమిటీ ఏర్పాటుకాగా ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన వేలూరు రేవతి, బొర్రాబాబులు ఉపాధ్యక్షులుగా, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి కోశాధికారిగా, ముత్యాల విజయచంద్ర అధికారప్రతినిధిగా, మునగపాటి సునీత కార్యదర్శిగా నియమితులయ్యారు. 2025సంవత్సరంలో ఆత్మకూరు నియోజకవర్గానికి పెద్దఎత్తున నిధులు, అధికంగా పదవులు లభించడంతో ఆపార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది.

# పార్టీనిర్మాణంపై దృష్టిసారించిన వైసీపీ

▸ ఆత్మకూరులో పలువురికి పదవులు ▸ ఓటమినుండి తేరుకున్న 2025 ▸ ఉత్తేజంగా ఉద్యమాలు ▸ స్థానికసంస్థలకు సమాయత్తం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ అధిష్టానం పార్టీ ప్రక్షాళనకు పూనుకుంది. గతంలో ఎన్నడూలేని విధంగా పార్టిప్రక్షాళనకు పూనుకొంది. 2024లో ఓటమి బాధనుండి 2025లో తేరుకొని ఉత్సాహం తెచ్చుకొని 2025లో నూతన కమిటీలను ఏర్పాటుచేసుకోవడం, చురుగ్గా ఉద్యమాలు నిర్వహించడంతోపాటు స్తానిక సంస్థలకు కూడా సమాయత్తమవుతున్నట్లుగా కన్పిస్తోంది. 2024లో నీరసపడిన శ్రేణులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షుడుగా నియమించాక పార్టీలో వివిద స్థాయిల్లో నాయకులకు పదవులను కట్టబెట్టి వారిలో కూడా ఉత్సాహం నింపారు. ఈ ఏడాదిలో ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలాలకు నూతన అధ్యక్షులను నియమించారు. ఆత్మకూరు నియోజక వర్గ వైసిపి అనుబంధ సంఘాలకు నూతనంగా అధ్యక్షులను నియమించారు. ఈపరిణామాలు ఆత్మకూరులో ఆసక్తికర చర్చనీయంశంగా మారింది. వెస్‌ఆర్‌కాంగ్రెస్ ఏర్పాటయ్యాక నియోజకవర్గాలకు కన్వీనర్లను నియమించారు. మండలాలకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేయకుండా అనుబంధసంఘాలకు అధ్యక్షులను నియమించడం, వారు ఆపదవికే పరిమితమయ్యారే తప్ప మిగతా కమిటీలను నియమించడం, నియోజకవర్గ, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులుగా నియమితులైనవారు ఆయా నియోజకవర్గాల్లో, జిల్లాలో పర్యటించి నియామకాలు చేయడంకానీ జరగనేలేదు. పార్టీ అధికారంలో ఉన్నా సంస్థాగతంపై అధిష్టానం దృష్టి సారించిన దాఖలాలు లేవు. గత ఏడాది ఎన్నికల్లో వైసిపి ఘోరపరాజయం పాలైనవిషయం తెల్సిందే. కొన్ని నెలలు మౌనంగా ఉన్న అధిష్టానం 2025లో పార్టీసంస్థాగతంపై దృష్టి సారించడం, పార్టీని ప్రక్షాళన చేయడంపై దృష్టి సారించినట్లుగా కన్పిస్తోంది. ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళనకు అధిష్టానం శ్రీకారం చుట్టింది. ఈమేరకు స్థానిక మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టి సారించారు. ఈనియోజకవర్గానికి చెందిన 7మందికి జిల్లా వైసిపి కమిటీలో చోటు లభించింది. దాంతో పాటునియోజకవర్గంలో ఆరు మండలాలు, ఒక మున్సిపాలిటీ ఉండగా మండలాలకు వైసిపి అధ్యక్షులుగా కొత్త నాయకులను నియమించారు. ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్యను జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడుగా, వల్లభనేని రాజేంద్రనాయుడును జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, వేలూరు తిరుపతి నాయుడును జిల్లా ప్రధానకార్యదర్శిగా, పులిమి రమేష్‌రెడ్డిని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, చిట్టెం శ్రీనివాసులును జిల్లా కార్యదర్శిగా, బి. జనార్ధన్‌రెడ్డిని జిల్లా కార్యదర్శిగా, షేక్ కరిముల్లాను జిల్లా అధికార ప్రతినిధిగా నియమించారు. ఆత్మకూరు మండల వైసిపి అధ్యక్షుడుగా గతంలో ఉన్న చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డిని, ఏఎస్‌పేట మండల వైసిపి అధ్యక్షుడుగా గతంలో ఉన్న పందిళ్ళపల్లి సుబ్బారెడ్డిని నియమించారు. ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడుగా నాగులపాటి ప్రతాప్‌రెడ్డిని, అంతసాగరం మండల వైసిపి అధ్యక్షుడుగా బిజివేముల పిచ్చిరెడ్డిని, చేజర్ల మండల వైసిపి అధ్యక్షుడుగా బోయళ్ళ మాలకొండారెడ్డిని, మర్రిపాడు మండల వైసిపి అధ్యక్షుడుగా చెన్ను వెంకటేశ్వరరెడ్డిని, సంగం మండల వైసిపి అధ్యక్షుడుగా పులగం శంకర్‌రెడ్డిని నియమించారు. దాంతోపాటు తాజాగా ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీకేంద్ర కార్యాలయం జాబితా విడుదల చేశారు.

నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలుగా పెమ్మసాని ప్రసన్నలక్ష్మి (జెడ్పిటిసిమెంబర్), రైతువిభాగం అధ్యక్షుడుగా ఏటూరు రఘురామిరెడ్డి, బిసి విభాగం అధ్యక్షుడుగా చెవుల శ్రీనివాసులు, ఎస్‌టి విభాగం అధ్యక్షుడుగా మానికలచందు, మైనారిటి విభాగం అధ్యక్షుడుగా షేక్ సంధాని, క్రిస్టియన్‌మైనారిటీ విభాగం అధ్యక్షుడుగా నందవరం ప్రతాప్, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడుగా బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, మున్సిపల్ విభాగం అధ్యక్షుడుగా చెరుకూరు కామాక్షయ్యానాయుడు, ఆర్‌టిఐ విభాగం అధ్యక్షుడుగా సానా వేణుగోపాల్‌రెడ్డి, వాలెంటీర్స్‌విభాగం అధ్యక్షుడుగా ఒంటేరు సుధీర్‌రెడ్డి, గ్రీవెన్స్‌విభాగం అధ్యక్షుడుగా మన్నెం దశరథరామిరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడుగా రాచపూడి రమేష్, వీవర్స్‌విభాగం అధ్యక్షుడుగా ముప్పూరి రమణయ్య, వైఎస్‌ఆర్‌టియుసి అధ్యక్షుడుగా కూరపాటి ప్రసాద్‌రెడ్డి, లీగల్‌విభాగఅధ్యక్షుడుగా నందా ఓబులేశు, కల్చరల్ విభాగం అధ్యక్షుడుగా చీర్ల శ్రీనివాసులు, సోషల్‌మీడియా విభాగం అధ్యక్షుడుగా జి.బాలఅంకయ్య, ఐటి విభాగ అధ్యక్షుడుగా గజ్జల నాగార్జునరెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షుడుగా అంబటి కృష్ణారెడ్డి, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడుగా షేక్ షబ్బీర్, ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడుగా ఏ.కోటిరెడ్డి, బూత్‌కమిటీవిభాగం అధ్యక్షుడుగా సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డిలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి విడుదల చేశారు. పట్టణ మహిళా అధ్యక్షురాలుగా కల్పనారెడ్డి, పట్టణ మైనారిటీ విభాగం అధ్యక్షుడుగా షేక్ మీరామొహిద్దీన్ తదితరులను కూడా నియమించారు. ఏదేమైనా పార్టీ ఆవిర్భావం నుండి లేనివిధంగా, అధికారంలో ఉన్నప్పటికీ లేనివిధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో పరిణామాలు చూస్తుంటే 2025లో పార్టీ ప్రక్షాళనకు, పటిష్టతకు చర్యలు తీసుకుంటూ క్యాడర్‌లో ఉత్సాహం నిలిపే ప్రయత్నం జరుగుతుందని సర్వత్రా భావిస్తున్నారు.

## వైభవంగా అమ్మవారి జయంతి వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక బీసీ కాలనీ సమీపంలో వెలసి ఉన్న శ్రీసంతానలక్ష్మి ఆలయంలో అమ్మ అమ్మవారి జయంతి వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారు భూమిలో నుంచి బయటపడి 22 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, భకు లు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కాయాకర్పూరం అందజేసి గోత్రనామాలతో అర్చనలు చేయించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉద్యోగ సంఘ నాయకులు క్యాలెండర్ల ఆవిష్కరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఉప ఖజానా కార్యాలయంలో బుధవారం ఉదయగిరి తాలుకాఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వార్షిక క్యాలెండర్ను ఖజానాధికారి షేక్ ఉస్మాన్ ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి క్యాలెండర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జావీద్, తాలుకా అద్యక్ష, కార్యదర్శిలు మజీద్, ప్రవీణ్, కోశాధికారి ఎండీ రియాజ్, ఉపాధ్యక్షులు ఖాజామొబాకర్, చెన్నయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమంతప్పకుండా పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం : కేతా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తమ కూటమి ప్రభుత్వం ప్రతి నెల మొదటి రోజునే వృద్ధులు, వికలాంగులు, కళాకారులు, వితంతువులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్థులు తదితరులందరికీ వారి ఇళ్ళవద్దకే సచివాలయ సిబ్బంది వెళ్ళి పెన్షన్లు ఠంచన్‌గా పంపిణీ చేస్తుందని, తమ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, పెన్షనర్లపట్ల ఉన్న అభిమానం, ఆదరణకు నిలువెత్తు సాక్ష్యమని, 1వతేదీ సెలవుదినమైతే ముందురోజే పంపిణీ చేస్తున్నామని ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం సీనియర్‌నాయకుడు, చెర్లోయడవల్లి మాజీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘ జిల్లా మాజీ అధ్యక్షుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చెర్లోయడవల్లిలో ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితోపాటు ఆయన ఇంటింటికెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో 200రూపాయల పెన్షన్‌ను 2వేలరూపాయలకు పెంచారని, ఈదపా అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు పదవిచేపట్టగానే నాలుగువేలకు పెంచడంతోపాటు మూడునెలల అరియర్స్‌ను కూడా కలిపి ఇళ్ళవద్దనే పంపిణీ చేయించారని పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు, కళాకారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు తదితరులపట్ల తమ ప్రభుత్వానికి ఉన్న ప్రేమకు నిదర్శనమని, నెల మొదటి రోజు సెలవుదినమైతే ముందురోజే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అన్నివర్గాల సంక్షేమం, అన్నిప్రాంతాల అభివృద్ధితోపాటు అందరికీ ప్రతినెలా 1వతేదీనాడే పెన్షన్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయానుసారం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో తామంతా పెన్షనర్ల ఇళ్లవద్ద పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నామని తోడేటి పేర్కొన్నారు. కాగా ఆత్మకూరు మండలంలోని అన్నిగ్రామాల్లో తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫోన్‌ను సక్రమంగా వినియోగించుకోవాలి : సీడీపీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అందజేసిన మొబైల్‌ఫోన్‌లను అంగన్‌వాడీ కార్యకర్తలు సక్రమంగా వినియోగించుకోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత కోరారు. ప్రభుత్వం సమకూర్చిన మొబైల్‌ఫోన్‌లను అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. ఈసందర్భంగా సునీలత మాట్లాడుతూ 4జి ఫోన్‌లతో ఇబ్బందిపడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జి మొబైల్‌ఫోన్‌లను సమకూర్చాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకున్నారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం సమకూర్చిన మొబైల్‌ఫోన్‌లను అందజేశామని, ఈ ఫోన్‌లద్వారా సునాయాసంగా ఫోన్‌లలో వివరాలు నమోదు చేసుకోగలరని ఆమె పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రాజెక్టుపరిధిలోని ఆత్మకూరుమండలంలో 92, ఏఎస్‌పేటలో 54, సంగంలో 52, చేజర్లమండలంలో 59మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్‌లను పంపిణీ చేశామని సునీలత



పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిడిపివో సునీలత ప్రసంగించగా సైపర్‌వైజర్లు జి.కస్తూరి, డి.శ్రీదేవి, పద్మ, కె.మహలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ మోపూర్ పంచాయతీకి ట్రాక్టర్, ఎలక్ట్రిక్ ఆటో



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామపంచాయతీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా పారిశుధ్య కార్యక్రమాల కోసం సుమారు పది లక్షల విలువచేసే ట్రాక్టరు, ఎలక్ట్రిక్ ఆటోను కేటాయించడం జరిగింది. సౌత్ మోపూర్ గ్రామ ఉప సర్పంచ్ చల్ల నరసయ్య, నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ వైస్ చైర్మన్ రాపూరు చంద్రశేఖర్, గ్రామ టిడిపి సీనియర్ నాయకులు గ్రామ టిడిపి అధ్యక్షులు అన్నం సుధాకర్ గౌడ్, గుండ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పముజుల ప్రదీప్, టిడిపి నాయకులు బండ్ల గోపాలయ్య, ఆరుద్దుల మణి, సిపిఐ సీనియర్ నాయకులు తుళ్లూరు శేషయ్య, కీలుకుప్ప రాజు గోపాల్, కందే శివయ్య, మన్నెం రాంబాబు తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వాహనాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, పారిశుధ్య సిబ్బంది వెంకటరమణయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, మలేరియా పట్ల అవగాహన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ హుస్సేనమ్మ బుధవారం ముమ్మరంగా పర్యటించారు. ఆమె మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంలో ఇంటింటా పర్యటించి నీటినిల్వలు, దోమలు తదితరాలను, రోడ్లవెంబడి కాలువలను పరిశీలించారు. ఆత్మకూరులోని అర్బన్ పిహెచ్‌సిని ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నెల్లూరుపాళెంలోని పాఠశాలను కూడా ఆమె





పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు, దోమల నివారణ గురించి ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యక్తిగత ,పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి వ్యాధులు వ్యాప్తిచెందే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా, హెచ్‌యివో ఎస్.సుధాకర్, జి.రవీంద్రారెడ్డి, ఏఎన్‌ఎం, ఆశాకార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం : మాజీ ఎంపీపీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పేద ప్రజల సేవలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మర్రిపాడు మండల మాజీ ఎంపీపీ కటారి రమణయ్య అన్నారు. ఆయన బుధవారం మర్రిపాడు మండలంలోని పడమటినాయుడుపల్లి గ్రామపంచాయతీలోని ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేస్తున్నటువంటి కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కర్రావుల శ్రీనివాసులు యాదవ్, 12 బూత్ బిఎల్ఎ, సద్దాం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మర్రిపాడు మండల శాఖ యొక్క 2026 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను మర్రిపాడు మండలం విద్యాశాఖ అధికారి తిరుపతయ్య విద్యా వనరుల శాఖ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ మర్రిపాడు మండల శాఖ ఉపాధ్యాయులకు, పాఠశాలలకు అవసరమైన వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లు, మధ్యాహ్న భోజనం మెనూ, సిఎల్ బుక్, పాకెట్ బుక్‌లను ఎంఈఓ, ఫెడరేషన్ బాధ్యులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అధికారులు కలిసి 2026వ సంవత్సరంలో విద్యాపరంగా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ఫెడరేషన్ బాధ్యులు క్యాలెండర్లు, సిఎల్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వీ.సుధాకర్ రెడ్డి,అధ్యక్షులు వీ.శ్రీనివాసులు రెడ్డి, పి.శివరామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దీ.వెంకటేశ్వర రాజు, చీ.చిన్న వెంకటేశ్వర్లు ఖ.రంగనాయకులు, శివయ్య, సుబ్బారెడ్డి, కత్తి పెంచలయ్య, ప్రవీణ్, నాగరాజు, క్రిష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రియాజ్‌కు ఉత్తమ టీడీపీ కార్యకర్త అవార్డు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నువ్వూరు పాడు మజరా అశ్వనీపురం తెలుగుదేశం బూత్‌కన్వీనర్ షేక్ రియాజ్ ఉత్తమ పార్టీ కార్యకర్తగా ఎంపికై ప్రశంశాపత్రాన్ని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. అయన పార్టీలో అత్యంత చురుగ్గా వ్యవహరిస్తూ పార్టీ కార్యకలాపాలు, ప్రజాసమస్యలపట్ల బాగా స్పందిస్తుంటారు. దాంతో ఆయనను ఉత్తమ కార్యకర్తగా ఎంపికచేసి అవార్డు బహూకరించారు. రియాజ్‌ను మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం జిల్లా అధ్యక్షుడు, తెలుగుదేశం యూనిట్ ఇన్‌చార్జ్ కొండ్రెడ్డి రమణారెడ్డి, నువ్వురుపాడు తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ మస్తాన్‌వలీ, షేక్ ఖాజావలి తదితరులు అభినందించారు.

# నెల్లూరును మోడల్ సిటీగా తయారు చేయడమే నా లక్ష్యం : మంత్రి నారాయణ

- ఆత్మకూరు బస్టాండ్ లో ఏర్పాటు చేసిన నూతన వసతులను ప్రారంభించిన మంత్రి
- మంత్రికి ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, బిజెపి, జనసేన, టిడిపి నేతలు
- వసతుల కల్పనకు ముందుకు వచ్చిన దాతలను ఘనంగా అభినందించిన మంత్రి
- మంత్రి నారాయణ పై ప్రశంసల వర్షం కురిపించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి
- మంత్రి నారాయణ అలుపెరగని శ్రామికుడు అంటు కితాబు




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరును మోడల్ సిటీగా తయారు చేయటమే తన లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఆత్మకూరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన నూతన వసతులను బుధవారం ఆయన ప్రారంభించారు. ముందుగా మంత్రికి ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, బీజేపీ, జనసేన, టీడీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసీకి సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. వసతుల కల్పనకు ముందుకొచ్చిన దాతలను మంత్రి నారాయణ సన్మానించి అభినందించారు. మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్టాండుల్లో నూతన వసతుల కల్పనకు దాతలు ముందుకు రావటం శుభపరిణామనీ, ప్రయాణికులకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన మెడికవర్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ అనీల్ కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే 50 కుర్చీలు ఏర్పాటు చేసిన లలితా జ్యుయెలరీ, ఫ్లోర్ క్లీనింగ్ చేసిన మెకరానా మార్బుల్స్ యజమానులకు అభినందనలు



తెలియజేశారు. ఆర్టీసీ అభివృద్ధికి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని, పీఎస్‌ఆర్ బస్టాండు బోర్డులను పొట్టిశ్రీరాములు ఆత్మకూరు బస్టాండుగా బోర్డులు మార్చి, భావితరాలకు అమరజీవి త్యాగాన్ని గుర్తు చేసేలా ఫోటోలు ఏర్పాటు చేయటం మంచి ఆలోచన అని మంత్రి అన్నారు. అదేవిధంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. సురేష్‌రెడ్డి అభ్యర్ధన మేరకు ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను అధికారులతో కలిసి పరిశీలించామని, ప్రయాణికులతో పాటు, స్థానికులకు ఉపయోగపడేలా అత్యాధునికంగా టాయిలెట్స్ నిర్మిస్తామన్నారు. రోడ్డు నిర్మాణపనులు కూడా చేపడతామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వెళ్ళిందని, మున్సిపాలిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. మున్సిపల్ శాఖకు చెందిన 4వేల కోట్లు దారి మళ్లించిందన్నారు. సీఎం చంద్రబాబు అనుభవంతో రాష్ట్ర పురోభివృద్ధి మొదలైందన్నారు. వైఎస్సార్సీపీ ఆపేసిన అన్ని పనులు తిరిగి ప్రారంభించామని, నెల్లూరును మోడల్ సిటీగా తయారు చేయటమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని మార్చేందుకు ఆర్యవైశ్యులు అంగీకరించారని, ఏకాభిప్రాయానికి వచ్చిన వారిని అభినందిస్తున్నామన్నారు. విగ్రహం ఏర్పాటు చేసినచోట ఫౌంటైన్, గార్డెన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కాలుష్య నివారణకోసం నెల్లూరుకు ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయని, ప్రజోపయోగకరమైన పనులు సత్వరం పూర్తి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యంమన్నారు. సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జోనల్ పరిధిలోని అన్ని ఆర్టీసీ బస్టాండుల్లో అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అనంతరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి నారాయణ అలుపెరగని శ్రామికుడని, అనేక పథకాలకు రూపకర్త అన్నారు. సీఎం చంద్రబాబుకి తలలో నాలుకలాంటి వారన్నారు. పేదలపట్ల ప్రత్యేక అభిమానం ఉన్న గొప్ప వ్యక్తి మన నారాయణ అని, అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్‌గా నిలుస్తున్నారన్నారు. 70 వేలకు పై చిలుకు మెజారిటీ ఇచ్చిన సిటీ ప్రజల ఋణం తీర్చుకొంటున్నారని తెలియజేశారు. వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు ఇచ్చి అండగా నిలుస్తున్నారని, గత ప్రభుత్వం ఆర్టీసీని అస్తవ్యస్తం చేసిందని, ఆర్టీసీ ఉద్యోగుల ప్రయోజనాలకు గండికొట్టిందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కార్మిక సంక్షేమ ప్రభుత్వం నడుస్తోందని, అన్ని వర్గాలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపిటిఓ షమీమ్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మం గుప్తా, జనసేన నేత సుజయ్, లలితా జ్యూవెలరీ, మెడికవర్ ప్రతినిధులు, బీజేపీ, జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు.




# దర్గాలో ప్రార్ధనలు నిర్వహించిన మంత్రి ఆనం, ఎంపీ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు అనంతరం దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మల సమాధుల వద్ద చాదర్ వస్త్రాలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్స్ డైరెక్టర్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్



నాయుడు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు : మంత్రి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి నారాయణ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సరికొత్త ఆనందాన్ని, విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నట్లు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో శ్రేయస్సుతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, నూతన సంవత్సరంలో చేపట్టే ప్రతి పనిలోనూ విజయం వరించాలని శుభాభినందనలు తెలియజేశారు.

# ఇచ్చిన సంక్షేమాన్ని చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- కార్యకర్తలకు మంత్రి నారాయణ సూచన
- 169 మంది కార్యకర్తలకు నారా లోకేష్ దస్తూరితో ? ప్రశంస పత్రాలు అందజేత
- పార్టీ కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కార్యకర్తలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలంటూ దిశానిర్దేశం చేసిన మంత్రిఇచ్చిన సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుని వెల్లాలని పార్టీ క్యాడర్‌కు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. సిటీ నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగులో చురుగ్గా పనిచేసిన 169 మంది ఉత్తమ కార్యకర్తలను క్యాంపు కార్యాలయంలో అభినందించారు. యువనేత నారా లోకేష్ దస్తూరితో వచ్చిన ప్రశంసా పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రజాసేవలో ముందున్న కార్యకర్తలకు పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి పనిచేసే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రతీ కార్యకర్తా సోష´ల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండాలన్నారు. డ్రైన్లు, ఎండ్ టు ఎండ్ రోడ్లు జూన్ కల్లా పూర్తి చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నామన్నారు. సూపర్ సిక్స్‌ని సూపర్ సక్సెస్ చేసామన్నారు. ప్రజాసేవతోనే విమర్శలను తిప్పికొడదామని, నిత్యం ప్రజల్లో ఉంటే ప్రజలు మనతో ఉంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ నుంచి ప్రశంసలు అందటంతో టీడీపీ క్యాడర్ ఫుల్ జోష్లో ఉంది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మాజీ జెడ్పిటీసీ విజేతరెడ్డి, డివిజన్ల నేతలు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

## - ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎప్పుడూ అండగా ఉంటారని ఉదయించేస్తదిలో కాకర్ల సురేష్ తెలిపారు. సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముంత సాలమ్మ పక్షవాతానికి గురై ప్రస్తుతం మంచానికే పరిమితమై తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న విషయం తెలుసుకున్న మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులు బుధవారం మండల పర్యటనలో ఉన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు తెలియపరచగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.25వేల నగదు అందజేశారు. అంతేకాకుండా ప్రభుత్వం తరఫున అందవలసిన ప్రతి సంక్షేమ పథకం అర్హత ప్రకారం అందేలా చూస్తానని భరోసా కల్పించారు. సాలమ్మకు పెన్షన్ మంజూరు చేయించి, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.